22-07-2023 ప్రాత:మురళి ఓంశాంతి "బాప్ దాదా" మధువనం

"మధురమైన పిల్లలూ - మీరు మరణిస్తే మీకు సంబంధించనంత వరకు ప్రపంచము మరణించినట్లే, తండ్రికి చెందినవారిగా అవ్వడమంటే దేహాభిమానము తెగిపోవడము, ఒక్క తండ్రి తప్ప ఇంకేమీ గుర్తుకు రాకూడదు"

ప్రశ్న:- అంతిమ సమయం ఆసన్నమవ్వడాన్ని చూస్తూ ఏ స్లోగన్ ను సదా గుర్తుంచుకోవాలి?

జవాబు:- కొందరిది ధూళిలో కూరుకుపోతుంది, కొందరిది రాజులు తినేస్తారు... ఈ స్లోగన్ ను సదా గుర్తుంచుకోండి. ఎందుకంటే ఇప్పుడు దుఃఖపు పర్వతాలు కింద పడనున్నాయి, అందరి మృత్యూ జరుగనున్నది. పిల్లలైన మీరైతే ఇప్పుడు తండ్రిపై పూర్తిగా బలిహారమవుతారు, మీ సర్వస్వమూ సఫలమవుతోంది. మీరు ఒక్క జన్మ బలిహారమవుతారు, తండ్రి 21 జన్మల కొరకు బలిహారమవుతారు. 21 జన్మలు మీకు లౌకిక తల్లిదండ్రుల వారసత్వము యొక్క అవసరము ఉండదు. ద్వాపరము నుండి మళ్ళీ ఎటువంటి కర్మలో, అటువంటి ఫలము లభిస్తుంది.

పాట:- నేను ఒక చిన్న పిల్లవాడిని... (మై ఏక్ నన్హా సా బచ్చా హూ...)

ఓం శాంతి. ఉన్నతోన్నతమైనవారు భగవంతుడని మనుష్యమాత్రులకు తెలుసు. భగవంతుడిని ఎల్లప్పుడూ పరమపిత పరమాత్మ అని అంటారు మరియు వారిది ఉన్నతమైన పేరు కూడా, ఉన్నతమైన స్థానము కూడా. వారు అన్నింటికన్నా ఉన్నతమైన మూలవతనములో ఉంటారు. గాడ్ ఫాదర్ అని అన్నప్పుడు మరి తప్పకుండా అందరూ పిల్లలే అవుతారు. నేనే ఫాదర్ ను అని అయితే అనలేరు. సర్వవ్యాపి అని అనడం వల్ల అందరూ ఫాదర్లు అయిపోతారు. వారినైతే ఎల్లప్పుడూ ఎంతో దూరముగా, అతీతముగా ఉన్న పరంధామంలో ఉండే పరమపిత పరమాత్మ అని అంటారు. ఉన్నతోన్నతమైనవారు భగవంతుడు, అందుకే భక్తులందరూ వారిని తలచుకుంటారు. భగవంతునికే భక్తులకు భక్తి ఫలాన్ని ఇవ్వడానికి ఇక్కడకు రావలసి ఉంటుంది అని అంటారు కూడా. ఆ తండ్రి స్వర్గ రచయిత. క్రియేటర్ తప్పకుండా కొత్త ప్రపంచాన్నే రచిస్తారు. మరి వారు ఎక్కడకు వస్తారు? పతిత ప్రపంచములోకా లేక పావన ప్రపంచములోకా? చూడండి, ఈ విషయము బాగా ధారణ చేయవలసినది. మీరేమీ చిన్న పిల్లలు కాదు. శరీర ఇంద్రియాలైతే పెద్దగా ఉన్నాయి కదా. అందరూ తండ్రిని తలచుకుంటారని మీకు తెలుసు. ఇక్కడ దుఃఖము ఉంది అని భావిస్తారు. ఎక్కడైతే సుఖ-శాంతులు ఉన్నాయో, మమ్మల్ని అటువంటి స్థానానికి తీసుకువెళ్ళండి. డ్రామానుసారంగా తండ్రి రావలసిందే. ఈ సృష్టి నాటకము తయారై సిద్ధముగా ఉంది, అదే ఇప్పుడు జరుగుతుంది, ఇప్పుడు కొత్తగా ఏమీ తయారయ్యేది లేదు. ఇందులో ఏ విధమైన మార్పూ రాదు. ప్రపంచ చరిత్ర మరియు భౌగోళికముల చక్రము తిరుగుతూ ఉంటుంది. నాలుగు యుగాలు తిరుగుతూ ఉంటాయి. కలియుగము తర్వాత సంగమయుగము ఉంటుంది. కలియుగానికి మరియు సత్యయుగానికి మధ్యలో ఈ కళ్యాణకారీ ధర్మయుతమైన యుగము ఉంది. ఇది పురుషోత్తమ యుగము అనగా ఉత్తమోత్తములుగా, మర్యాదా పురుషోత్తములుగా అయ్యే యుగము. ఈ యుగము వంటి ఉత్తమ యుగము ఇంకేదీ ఉండదు. సత్య, త్రేతాయుగాల సంగమము ఉన్నతమైనదేమీ కాదు. అందులో సుఖాన్ని ఇచ్చే రెండు కళలు తగ్గుతాయి. ఈ సంగమయుగానికే మహిమ ఉంది. తండ్రి ఉన్నతోన్నతమైనవారని మీకు తెలుసు, వారు సర్వవ్యాపి కారు. పిల్లలు ఎన్ని పొరపాట్లు చేస్తారు. కానీ ఆ పొరపాట్లు కూడా డ్రామానుసారంగా జరగవలసిందే. నేను మళ్ళీ వచ్చి పొరపాట్లు చేయనివారిగా తయారుచేస్తాను. తండ్రి అంటారు, నన్ను మీరు ఉన్నతోన్నతమైన భగవంతుడు అని అంటారు. నేను మళ్ళీ పిల్లలైన మిమ్మల్ని నా కన్నా ఉన్నతంగా తయారుచేస్తాను. అందుకే భక్తులు తలచుకుంటారు. కానీ సర్వవ్యాపి అని అనడంతో అంతా మట్టిలో కలిపేసారు. కావున వారు స్వయం కూడా ఈ విధముగా నిరుపేదలుగా, దుఃఖితులుగా అయిపోయారు. భారత్ సుఖధామముగా ఉండేది, ఇప్పుడు దుఃఖధామముగా ఉంది. ఇప్పుడు తండ్రి అంటున్నారు, నేను మిమ్మల్ని నాకన్నా ఉన్నతముగా తయారుచేస్తాను. నేనైతే పరంధామమైన బ్రహ్మాండములో ఉంటాను. మీరు కూడా అక్కడే ఉంటారు, తార్వా పాత్రను అభినయించేందుకు ఇక్కడకు వస్తారు. బ్రాహ్మణులు ఉన్నతోన్నతమైన పిలక స్థానములో ఉన్నారని మీకు తెలుసు. కావున ఉన్నతోన్నతుడైన శివబాబాకు ఏ గుర్తులు పెడతారు? వారు ఒక నక్షత్రములా ఉంటారు. ఆత్మ ఏ విధంగా ఉంటుందో, పరమాత్మ కూడా అదే విధముగా ఉంటారు. భృకుటి మధ్యలో ఒక అద్భుతమైన సితార మెరుస్తూ ఉంటుంది. ఆత్మ రూపము నక్షత్రము వంటిది. ఇది తయారై-తయారుచేయబడిన డ్రామా. ఇందులో ఆత్మలందరూ బ్రహ్మాండములో, నిరాకారీ వృక్షములో ఉంటారు, దానిని నిర్వాణధామము అని అంటారు. ఆత్మలు నిరాకారీ ప్రపంచము నుండి,

మధురమైన ఇంటి నుండి వస్తారు. ఇప్పుడు ఇది దుఃఖధామము. ఇందులో ఎన్ని విభజనలు ఉన్నాయి! సత్యయుగములో ఇటువంటి విభజనలేమీ ఉండవు. భారత్ యే ఉన్నతమైన ఖండముగా ఉండేది. బాబాను సత్యం (ట్రూత్) అని అంటారు. బాబా అంటారు, నేను సత్యఖండాన్ని స్థాపన చేయడానికి వస్తాను కావున తప్పకుండా కొత్త ప్రపంచాన్ని స్థాపన చేసి పాత ప్రపంచాన్ని అంతం చేయవలసి ఉంటుంది కదా. ఇప్పుడు దుఃఖపు పర్వతాలు కింద పడనున్నాయి. కొందరిది మట్టిలో కూరుకుపోతుంది... మేము ఈ బాంబులు తయారుచేసి పరస్పరంలో బెదిరించుకుంటున్నాము, వీటి వలన చివరికి తప్పకుండా అంతమైపోతాము, కానీ ఇటువంటి వస్తువులను తయారుచేయించే ప్రేరకులు ఎవరో తెలియడం లేదు అని వారు కూడా భావిస్తారు. గీతలో కూడా, కడుపు నుండి ముసలాలు వెలువడినట్లుగా ఉంది. ఇవన్నీ బుద్ధికి సంబంధించిన విషయాలు. తమ దేశాలను వినాశనం చేసుకునేందుకే బాంబులను తయారుచేస్తారు. యాదవులు, కౌరవులు, పాండవులు - మూడు సైన్యాలు ఉన్నాయి కదా. యాదవులు-కౌరవులు పోట్లాడుకొని అంతమైపోయారు. ఇకపోతే కౌరవులు మరియు పాండవులకు యుద్ధమేమీ జరుగదు. మీకు ఎవరితోనూ యుద్ధము లేదు. మీరు యోగబలము కల రాజఋషులు. సన్యాసులు హఠయోగ ఋషులు. వారు శంకరాచార్యులు, వీరు శివాచార్యులు. శ్రీకృష్ణాచార్యులు అని అనరు. వారు ఇప్పుడు మళ్ళీ శ్రీకృష్ణుని వలే అవ్వడానికి జ్ఞానాన్ని తీసుకుంటున్నారు. ఇక్కడ రాజధాని స్థాపన అవుతోంది. మీరు పతితులైన ముళ్ళ నుండి దైవీ పుష్పాలుగా అవుతున్నారు.

మీరు వచ్చి అజామిళ్ వంటి పాపులను కూడా ఉద్ధరించండి అని - పాటలో కూడా విన్నారు. పతిత-పావనా అని కూడా అంటూ ఉంటారు, వారే సద్గురువు. వారే మిమ్మల్ని నరుని నుండి నారాయణునిగా, రాజులకే రాజులుగా తయారుచేస్తారు. ఇది లక్ష్యము-ఉద్దేశ్యము. ఇది పాఠశాల కదా. ఇందులో మనము నరుని నుండి నారాయణునిగా, నారి నుండి లక్ష్మిగా అవుతాము. ఇందులో అంధ విశ్వాసము యొక్క విషయమేమీ లేదు. స్కూళ్ళలో లక్ష్యము-ఉద్దేశ్యము ఉంటుంది కదా. మీరు అనంతమైన వారసత్వాన్ని తీసుకునేందుకు తండ్రి వద్దకు వచ్చారు. అక్కడి వారసత్వాన్ని ఇక్కడ తీసుకోవలసి ఉంటుంది. అది ఉన్నదే సుఖధామము. ఇది దుఃఖధామము. నేను చిన్న పిల్లవాడిని... అని పాటలో కూడా విన్నారు. మీరు పిల్లలు కదా. కొందరు 25 సంవత్సరాలు, కొందరు 20 సంవత్సరాల వారు ఉన్నారు. బాబా అంటారు, ఒక్క రోజు బిడ్డ కూడా వారసత్వాన్ని తీసుకోవచ్చు. అనంతమైన తండ్రి మళ్ళీ భారత్ ను వజ్రతుల్యముగా తయారుచేయడానికి వచ్చారు. సత్యయుగములో ఎన్ని వజ్ర-వైఢర్యాలతో పొదగబడిన మహళ్ళు ఉండేవి! ఇక అడగకండి! తర్వాత ఎప్పుడైతే భక్తి మార్గం ప్రారంభమవుతుందో, అప్పుడు పతిత రాజులు కూర్చొని సోమనాథ ఆలయము వంటి మందిరాలను తయారుచేస్తారు. రాజుల వద్ద మందిరాలు ఉంటాయి. ఈ రోజుల్లోనైతే ఎన్నో మందిరాలను నిర్మిస్తూ ఉంటారు. అన్నింటికన్నా ముఖ్యమైన మందిరాన్ని ఎవరు తయారుచేసి ఉంటారు! ఎవరైతే పూజ్యుల నుండి పూజారులుగా అవుతారో, తప్పకుండా వారే తయారుచేసి ఉంటారు. మీరే పూజ్యులు మరియు మీరే పూజారులు - అన్న ఈ మహిమ పరమపిత పరమాత్మది కాదు. వారి మహిమ అందరికన్నా అతీతమైనది. మనుష్యుల ప్రతి ఒక్కరి మహిమ వేర్వేరుగా ఉంటుంది. ఉన్నతోన్నతమైన మహిమ తండ్రిదే, వారి ద్వారా మీరు 21 జన్మల వారసత్వాన్ని పొందుతారు. తర్వాత ద్వాపరము నుండి మొదలుకుని మీరు లౌకిక తండ్రికి పిల్లలుగా అయి ఎలాంటి-ఎలాంటి కర్మలు చేస్తారో, అలాంటి జన్మలను తీసుకుంటారు. ధనాన్ని దానం చేయడం ద్వారా ఒక్క జన్మ అల్పకాలికమైన సుఖ వారసత్వము లభిస్తుంది. రాజులు కూడా వ్యాధిగ్రస్తులుగా అవుతారు కదా. స్వర్గములో మీరు వ్యాధిగ్రస్తులుగా అవ్వరు. సగటున మీకు 150 సంవత్సరాల ఆయుష్షు ఉంటుంది. ఎంత ఆరోగ్యవంతులుగా ఉంటారు. అనారోగ్యము, దుఃఖము మొదలైనవాటి పేరే ఉండదు. శివబాబా పిల్లల కొరకు కానుకను తీసుకువస్తారు, దీనిని అరచేతిలో వైకుంఠము అని అంటారు. పురుషార్థము చేయాలి, సూర్యవంశీయులుగా అయినా అవ్వండి లేక చంద్రవంశీయులుగా అయినా అవ్వండి లేక షావుకారు ప్రజలుగా అయినా అవ్వండి. లక్ష్యము-ఉద్దేశ్యము అయితే శ్రీకృష్ణునిగా తయారవ్వాలి అని ఉంది. ఇకపోతే శ్రీకృష్ణ ఉవాచ అయితే ఎప్పుడూ జరగలేదు. ఇది భగవానువాచ. ఇది రాజశ్వ అనగా స్వరాజ్యాన్ని పొందేందుకు రుద్ర జ్ఞాన యజ్ఞము అని అర్థం చేయించడం జరుగుతుంది. శాస్త్రాలలోనైతే పెద్ద కథను వ్రాసేసారు. తండ్రిపై బలిహారం అవ్వడం ద్వారా తండ్రి తిరిగి 21 జన్మలు బలిహారమవుతారు. తండ్రే పిల్లలైన మిమ్మల్ని ఉన్నతోన్నతముగా తయారుచేస్తారు. బ్రహ్మాండములో ఉండేవారు బ్రహ్మాండానికి యజమానులు కదా. మళ్ళీ మీరు విశ్వానికి యజమానులుగా అవుతారు. నేను విశ్వాధిపతిగా అవ్వను, మిమ్మల్ని ఆ విధముగా తయారుచేయడానికి వస్తాను.

పతిత-పావనా రండి, వచ్చి పావనముగా తయారుచేయండి - అని మీరు పిలుస్తారు కూడా. మరి వారు సర్వవ్యాపి ఎలా

అవుతారు? సద్గతిదాత అయిన పతిత-పావనుడు ఒక్క తండ్రే. ఈ సమయంలో అందరూ తమోప్రధానముగా అయిపోయారు. సతో, రజో, తమోలను అందరూ దాటవలసిందే. ప్రతి వస్తువూ మొదట సతోప్రధానముగా ఉంటుంది, తర్వాత తమోప్రధానముగా అవుతుంది. సత్యయుగములో కూడా దేవీ-దేవతలు సతోప్రధానముగా ఉంటారు, తర్వాత త్రేతాలో సతోగా ఉంటారు, రామరాజ్యం ఉంటుంది, క్షత్రియులుగా ఉంటారు, తర్వాత రజోలో వైశ్యులుగా ఉంటారు, తమోలో శూద్రులుగా ఉంటారు. వర్ణాలు కూడా ఉన్నాయి కదా. విరాట రూపములో దేవత, క్షత్రియ, వైశ్య, శూద్రులను చూపిస్తారు. తండ్రిని మరియు బ్రాహ్మణులను మాయం చేసేస్తారు. బ్రాహ్మణులైన మీరు దేవతల కన్నా ఉన్నతమైనవారు ఎందుకంటే మీరు భారత్ యొక్క ఉన్నతమైన సేవను చేస్తారు. మీరు శ్రీమతముపై ఉన్నారు. శ్రేష్ఠాతి-శ్రేష్ఠమైన, ఉన్నతోన్నతమైన భగవంతుని మతము లభిస్తుంది, దానితో మీరు కూడా శ్రీ శ్రీ అయిన శివబాబా ద్వారా శ్రీ లక్ష్మీ-నారాయణుల వలే అవుతారు. తర్వాత మాయ ప్రవేశించడంతో మీరు అసురీగా అవుతారు. కల్ప-కల్పమూ బాబా ఈ విధంగా వచ్చి అర్థం చేయిస్తారు. మనుష్యుల నుండి దేవతలుగా తయారుచేయడానికి బాబా జ్ఞాన కలశాన్ని మాతలైన మీపై పెట్టారు. సన్యాసులు మాతలను నరకానికి ద్వారముగా భావిస్తారు, వారిని నిందిస్తారు, మళ్ళీ వచ్చి ఆ మాతల నుండే భిక్షను యాచిస్తారు, కావున మళ్ళీ రుణము ఏర్పడుతుంది, అందుకే పునర్జన్మలను మళ్ళీ గృహస్థుల వద్దే తీసుకొని తర్వాత సన్యసిస్తారు. పునర్జన్మలు తీసుకోకపోతే మరి ఇంతమంది సన్యాసులు ఎక్కడి నుండి వస్తున్నారు?

భారత్ పవిత్రముగా ఉండేది, దానిని సంపూర్ణ నిర్వికారీ ప్రపంచము అని అనడం జరుగుతుంది. తప్పకుండా దేవతల ముందు - మీరు సర్వ గుణ సంపన్నులు... అని పాడుతారు మహిమ. మళ్ళీ - నిర్గుణుడినైన నాలో ఏ గుణము లేదు అని స్వయము గురించి అంటారు. సర్వగుణ సంపన్నులు - ఇది శివబాబా మహిమ కాదు, ఇది దేవతల మహిమ. కానీ పూర్తి జ్ఞానం లేని కారణముగా సీతా-రాముల ముందు కూడా ఈ మహిమను గానం చేస్తారు. శివజయంతిని జరుపుకుంటారు కానీ ఏమీ అర్థం చేసుకోరు. తండ్రి అంటారు - ఇప్పుడు మీ జ్ఞానమనే మూడవ నేత్రము తెరుచుకుంటుంది. దేవతలకు మూడవ నేత్రము ఉండదు. చిత్రాలలో మూడవ నేత్రాన్ని దేవతలకు చూపిస్తారు కానీ వాస్తవానికి అది మీదే. కానీ మూడవ నేత్రము తెరుచుకొని మళ్ళీ మూసుకుపోతుంది కూడా. ఆశ్చర్యవంతులై వింటారు, చూస్తారు, ఇతరులకు వినిపిస్తారు, అయినా మళ్ళీ మారిపోతారు. చాలా మంచి-మంచి పిల్లలు మాయ చేతిలో ఓడిపోతారు. తండ్రి పంచ వికారాలపై విజయం పొందేందుకు యుద్ధము చేయిస్తారు. వేరే యుద్ధముంటూ ఏదీ లేదు. ఇప్పుడు మీరు బ్రహ్మ వంశీయులు, తర్వాత దేవతలుగా అవుతారు. ఇప్పుడు శూద్రుల నుండి బ్రాహ్మణ వర్ణములోకి వచ్చారు. ఈ సమయంలో సృష్టి చక్రమంతా మీ బుద్ధిలో ఉంది, నాటకము పూర్తవుతుంది. తండ్రి తీసుకువెళ్ళేందుకు వచ్చారు. మాయ అందరినీ పతితులుగా చేసేసింది. యోగాగ్ని ద్వారా మీరు వికర్మాజీతులుగా అవ్వండి, ఇందులోనే కష్టము ఉంది అని ఇప్పుడు తండ్రి చెబుతున్నారు. ఇంకేమీ చేయనక్కర్లేదు, తండ్రిని స్మృతి చేయాలి. బాబా మేము మీవారిగా ఉండేవారము, మీరు మళ్ళీ మమ్మల్ని సత్యయుగములోకి పంపించారు, సత్యయుగములో పునర్జన్మలు తీసుకుంటూ వచ్చాము, మళ్ళీ త్రేతాయుగములోకి వచ్చాము, దానితో త్రేతాయుగములో పునర్జన్మలు తీసుకున్నాము...! ఇతనితో కూడా తండ్రి అంటారు నీకు నీ జన్మలను గూర్చి తెలియదు, నేను తెలియజేస్తున్నాను . మనుష్యులు 84 జన్మలను ఎలా తీసుకుంటారు? 84 లక్షల జన్మల విషయమే ఉండజాలదు. కల్పము ఆయువే 5,000 సంవత్సరాలు ఉంటుంది. ఈ శాస్త్రాలు మిమ్మల్ని ఘోరమైన నిద్రలో పడుకోబెట్టేసాయి. ఇప్పుడు తండ్రి వచ్చి మిమ్మల్ని మేల్కొలిపారు. మీరు మేల్కొని తండ్రి నుండి వారసత్వాన్ని తీసుకుంటున్నారు. మీరు చిన్న పిల్లలు, కొందరు మూడు మాసాల, కొందరు నాలుగు మాసాల పిల్లలుగా ఉన్నారు. మీరు ఈశ్వరునికి చెందినవారిగా అయినప్పుడు, ఇక మీ కోసం ప్రపంచం మరణించినట్లే . తండ్రికి చెందినవారిగా అవ్వడంతో దేహాభిమానం అంతమైపోతుంది. తండ్రి అంటారు - శరీరములో ఉంటూ, గృహస్థ వ్యవహారములో ఉంటూ కమలపుష్ప సమానముగా ఉండాలి. సత్యయుగములో మీరు పవిత్రసంబంధములో ఉండేవారు, ఇప్పుడు అపవిత్ర గృహస్థ ధర్మంవారిగా అయ్యారు. దేవీ దేవతా ధర్మానికి చెందిన మీరే 84 జన్మలు తీసుకుంటారు. భక్తిని కూడా మీరే ప్రారంభిస్తారు. మీరే పూజ్యుల నుండి పూజారులుగా అవుతారు. మొదట మీరు అవ్యభిచార భక్తిని చేసారు, ఇప్పుడు భక్తి కూడా వ్యభిచారిగా అయిపోయింది. మళ్ళీ మీకు తండ్రి నుండి వారసత్వము లభిస్తుంది. తండ్రి సంగమయుగములోనే రావలసి ఉంటుంది. ప్రతి యుగము అని అనట్లయితే మరి నాలుగు యుగాలు అని అనవచ్చు కదా! మరి 24 అవతారాలు, కచ్ఛ, మచ్ఛావతారాలు అని ఎలా అంటారు? గాడ్ ఈజ్ వన్, రచయిత కూడా ఒక్కరే, కావున వారి రచన కూడా ఒక్కటే. అచ్ఛా!

మధురాతి-మధురమైన సికీలధే పిల్లలకు మాత-పిత బాప్ దాదాల ప్రియస్మృతులు మరియు గుడ్ మార్నింగ్. ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. స్వరాజ్యము కొరకు తండ్రిపై బలిహారమవ్వాలి. లక్ష్యము-ఉద్దేశ్యమును సదా ముందు ఉంచుకోవాలి. పురుషార్థము చేసి సూర్యవంశీయులుగా అవ్వాలి.

2. తండ్రి ద్వారా జ్ఞానమనే మూడవ నేత్రము ఏదైతే లభించిందో, అది సదా తెరుచుకొని ఉండాలి. మాయ ప్రవేశించకుండా ఉండేందుకు పూర్తి ధ్యాసను ఉంచాలి. యోగాగ్ని ద్వారా వికర్మాజీతులుగా అవ్వాలి.

వరదానము:- సర్వ సంబంధాలతో తండ్రిని తమవారిగా చేసుకొని ఏకరసముగా ఉండే నష్టోమోహ, స్మృతి స్వరూప భవ

నష్టోమోహ ,స్మృతి స్వరూపులుగా అయ్యేందుకు సర్వ సంబంధాలతో తండ్రిని మీవారిగా చేసుకోండి. ఏ దైహిక సంబంధాల పట్ల బుద్ధి యొక్క మోహము ఉండకూడదు. ఒకవేళ ఎక్కడైనా మోహము ఉన్నట్లయితే బుద్ధి భ్రమిస్తుంది. తండ్రిని స్మృతి చేయడానికి కూర్చుంటారు కాని ఎవరి పట్లనైతే మోహము ఉంటుందో, వారే గుర్తుకొస్తారు. కొందరికి మోహం ధనంపై ఉంటుంది, కొందరికి ఆభరణాలపై, కొందరికి ఏదో ఒక సంబంధం పై... మోహం ఎక్కడ ఉన్నా, బుద్ధి అటువైపుకు వెళ్తుంది. ఒకవేళ బుద్ధి పదే-పదే వెళ్తే ఏకరసముగా ఉండలేరు.

స్లోగన్:- ప్రకృతిని దాసిగా చేసుకున్నట్లయితే ఉదాసీనత దూరంగా పారిపోతుంది.